మాట్లాడుతున్న మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, చిత్రంలో ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

కాంగ్రెస్, బీజేపీది బాధ్యతారాహిత్యం

శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్

ఖిలావరంగల్, మే 11: అమలుకు సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్, బీజేపీ ప్రతినిధులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ విమర్శించారు. శివనగర్‌లోని సాయి కన్వెన్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో 1.65 కోట్ల మంది మహిళలుంటే ఏ ఒక్కరికీ ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నేషనల్ మ్యానిఫెస్టోలో 25 హామీలు ప్రకటించిందన్నారు. ఇందులో ప్రతి మహిళ అకౌంట్‌లో ఏడాదికి రూ.లక్ష వేస్తామని చెప్పినట్లు గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలనే అమలు చేయని కాంగ్రెస్.. కొత్తగా మరో మోసానికి తెరలేపిందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ మోసాలకు పాల్పడిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో పదేళ్ల కేసీఆర్ పాలనను, ఐదు నెలల రేవంత్‌రెడ్డి పాలనను ప్రజలు నిశితంగా గమనించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మహిళలు, ఆటో సంఘాల నేతలు కాంగ్రెస్ పార్టీని బొందపెట్టే పనిలో ఉన్నారని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మెట్టు శ్రీనివాస్, డాక్టర్ హరి రమాదేవి, అచ్చ విద్యాసాగర్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

బొమ్మల కట్టయ్య సేవలు మరువలేనివి

కరమాబాద్, మే 11: దళితరత్న బొమ్మల కట్టయ్య సేవలు మరువలేనివని మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్, బస్వరాజు సారయ్య అన్నారు. శనివారం బీకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీమాబాద్ అంబేద్కర్ భవన్ వద్ద జరిగిన వర్ధంతిలో పాల్గొని బొమ్మల కట్టయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, గంట రవికుమార్, పల్లం రవి పాల్గొన్నారు.

తనిఖీల్లో నగదు పట్టివేత

కాజీపేట/వర్ధన్నపేట, మే 11 : కాజీపేట పట్టణం డీజిల్ కాలనీ చౌరస్తాలోని ఎస్ఎస్‌టీ చెక్ పోస్ట్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో శనివారం రూ. 4,11,190 నగదు పట్టుకున్నారు. సీఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ తుమ్మలకుంటకు చెందిన కుందుగుల రామ్‌దాస్ నుంచి ఈ నగదును స్వాధీనం చేసుకుని డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీకి అప్పగించామని తెలిపారు. అలాగే, వర్ధన్నపేట మండలంలోని డీసీ తండా వద్ద జాతీయ రహదారిపై ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మరపెడబంగ్లా నుంచి హనుమకొండకు వెళ్తున్న వాహనంలో రూ.4 లక్షలను గుర్తించి, స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

సూర్యతండాలో గంజాయి పట్టివేత

గీసుగొండ : మండలంలోని సూర్యతండా చెక్‌పోస్టు సమీపంలో వరంగల్ చెందిన చుక్క సిద్దు, అందె నరేశ్, వడ్డేపల్లి శ్రీనాథ్ అనుమానాస్పదంగా కనిపించడంతో ఎస్సై జానీపాషా తనిఖీ చేయగా 1.8 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి, విచారించగా వరంగల్ చెందిన ముగ్గురు టైల్స్(మేస్త్రీ) పనులు చేస్తామని, సూర్యతండాలో గంజాయి కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నారని చెప్పారు. వీరిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

లోక్‌సభ ఎన్నికలకు భారీ బందోబస్తు

- విధుల్లో 4వేల మంది పోలీసులు
- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా..
- కేంద్ర బలగాల మోహరింపు

గీసుగొండ : మొగిలిచెర్లలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

సుబేదారి, మే 11 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించారు. క్రిటికల్ కేంద్రాల్లో ప్రత్యేక పోలీస్ బలగాలను ఏర్పాటు చేస్తున్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్ లోక్‌సభ స్థానం పూర్తి స్థాయిలో ఉండగా, మహబూబాబాద్, భువనగిరి, కరీంనగర్ స్థానాల్లో పలు మండలాలు ఉన్నాయి. కమిషనరేట్ పరిధిలో 2,134 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ముగ్గురు డీసీపీలు, ఇద్దరు అడిషనల్ డీసీపీలు, 15 మంది ఏసీపీలు, 57 మంది ఇన్‌స్పెక్టర్లు, 135 మంది ఎస్సైలు, 1,150 మంది ట్రైనీ పోలీస్ సిబ్బంది, 3,400 మంది స్థానిక పోలీసులు, 7 కంపెనీల కేంద్ర బలగాలతో కలిపి మొత్తం 4వేల మంది విధులు నిర్వర్తించనున్నారు. ఇప్పటికే వారందరికీ డ్యూటీ ఆర్డర్లు ఇచ్చారు.

243 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు

కమిషనరేట్ పరిధిలో 243 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పోలీస్ అధికారులు గుర్తించారు. ఇక్కడ కేంద్ర బలగాలను మోహరించారు. వరంగల్ లోక్‌సభ పరిధిలో పరకాల అసెంబ్లీ నియోజకవర్గంలో 21, మహబుబాబాద్ పరిధి నర్సంపేట అసెంబ్లీ స్థానంలో 19 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

2,398 మంది బైండోవర్..

శాంతి భద్రతల ముందస్తు చర్యల్లో భాగంగా రౌడీషీటర్లు, క్రిమినల్ కేసులు, గత ఎన్నికల్లో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన పాత నేరస్తులు, గుండుబా, గంజాయి, లిక్కర్ రవాణా చేసిన 2,398 మందిని పోలీస్ అధికారులు బండోవర్ చేశారు. ఎన్నికల సమయంలో చిన్న గొడవ చేసినా పీడీయాక్ట్‌లు నమోదు చేసి ఉక్కుపాదం మోపనున్నారు.

రూ.1.75 కోట్లు సీజ్

పోలీసు కమిషనరేట్ పరిధిలో 23 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు రూ.1,75,58,220 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. రూ.31లక్షల విలువ చేసే లిక్కర్, 297 లీటర్ల గుడుంబా, రూ.2లక్షల విలువ చేసే బెల్లం, పటిక, 35కిలోల గంజాయి, 202 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.61.91 లక్షల విలువైన 2015 క్వింటాళ్ల బియ్యం, రూ.లక్ష విలువైన 736 క్రికెట్ కిట్లు పట్టుకున్నారు. ప్రచారంలో భాగంగా నిబంధనలు పాటించని వివిధ పార్టీల నాయకులపై 30 కేసులు నమోదు చేశారు.

గ్రామాల్లో పోలీసుల కవాతు..

గీసుగొండ/సంగెం/పర్వతగిరి : గ్రేటర్ 15వ డివిజన్ మొగిలిచెర్ల, 16వ డివిజన్ ధర్మారంలో శనివారం గీసుగొండ సీఐ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో, సంగెం మండలం మొండ్రాయితోపాటు పర్వతగిరిలో సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూస్తామనన్నారు. ఎస్సైలు వెంకన్న, అనిల్‌కుమార్, జానీ పాషా, లావుడ్యా నరేశ్ పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ముందస్తు చర్యలు తీసుకున్నాం. కేంద్ర బలగాలతో కలిసి మొత్తం 4వేల మంది పోలీసులు విధుల్లో ఉన్నారు. పోలింగ్ కేంద్రాలు, బయట అల్లర్లు, గొడవలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు. వెంటనే అరెస్ట్ చేసి పీడీయాక్ట్ నమోదు చేస్తాం. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘాతో పాటు కేంద్ర బలగాలను మోహరించాం.

– అంబర్ కిశోర్ ఝా, వరంగల్ సీపీ

సుధీర్‌కుమార్‌కు మాదిగ ఐక్య వేదిక మద్దతు

వినయ్‌భాస్కర్, సుధీర్ కుమార్‌కు తీర్మాన పత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు

కాజీపేట, మే 11 : లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్‌కు కాజీపేట మాదిగ ఐక్య వేదిక (కేఎంఐవీ) సభ్యులు సంపూర్ణ మద్దుతు ప్రకటించారు. పట్టణంలోని 47, 62, 63 మూడు డివిజన్లకు చెందిన ఐక్య వేదిక సంఘ సభ్యులు తీర్మాన పత్రాన్ని శనివారం వారికి అందజేశారు. కార్యక్రమంలో బరిగెల వినయ్, మంద శ్రీనివాస్, పిట్టల కల్యాణ్, కొండేటి సునంద్, శివ, నల్ల వెంకటస్వామి, జన్ను శంకర్, సిరపాక మోజెస్, చిట్యాల మహేశ్, ఉప్పరి పరమేశ్, కుమ్మరి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

'సంతోష్ కుమార్ మరణం పార్టీకి తీరని నష్టం'

హనుమకొండ, మే 11 : బీఆర్ఎస్ కార్యకర్త దోమకుంట్ల సంతోష్ కుమార్ అకాల మరణం పార్టీకి తీరని నష్టమని జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం సంతోష్ కుమార్ సంతాప సభ నిర్వహించారు. ముందుగా సంతోష్ కుమార్ చిత్రపటానికి దాస్యం పూలమాలవేసి నివాళులర్పించారు. కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పోలింగ్ నిర్వహణకు సన్నద్ధం

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం ఆర్‌వో ప్రావీణ్య

వరంగల్, మే 11(నమస్తేతెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సన్నద్ధమైనట్లు వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య తెలిపారు. ఎన్నికల ప్రచారం ముగిసిన నేపథ్యంలో శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో సీపీ అంబర్ కిశోర్ ఝాతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. పోలింగ్ నిర్వహణకు తీసుకున్న చర్యలు, ఓటర్ల వివరాలు, పోలింగ్ స్టేషన్ల లొకేషన్లు, ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు, కమిషనింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాలు, పీవో, ఏపీవో, ఓపీవోల వివరాలు, ఫిర్యాదులు, ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ నిర్వహణ, సర్వీస్ ఓటర్స్, వీడియో కెమెరా వెబ్ కాస్టింగ్, సీసీ టీవీ, డిస్ట్రిబ్యూటింగ్ రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్స్, పోలింగ్ నిర్వహణ ప్రదేశాలకు 144 సెక్షన్ అమలు తదితర అంశాల పూర్తి సమాచారాన్ని ఆమె వివరించారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణలోని గోడౌన్లలో ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. సమావేశంలో డీఆర్వో శ్రీనివాస్, డీపీఆర్వో ఆయుబ్ అలీ, ఎన్నికల పర్యవేక్షకుడు విశ్వనారాయణ పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల పరిశీలన

హనుమకొండ/కాశీబుగ్గ, మే 11 : ఎనుమాముల మార్కెట్ యార్డులోని ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఏఆర్వోలు వెంకటేశ్, నారాయణను అడిగి తెలుసుకున్నారు. కాగా, రాత్రి వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, సీపీ అంబర్ కిశోర్ ఝా, గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మార్కెట్ పరిధిలోని గోదాముల్లో కౌంటర్లను పరిశీలించారు.

మూడో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

కార్యక్రమంలో పాల్గొన్న ఎన్నికల అధికారులు, కలెక్టర్లు

హనుమకొండ, మే 11 : కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాల్‌లో వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది మూడో ర్యాండమైజేషన్ ప్రక్రియను శనివారం నిర్వహించారు. నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో కలెక్టర్ ప్రావీణ్య ఈ ప్రక్రియను పూర్తి చేశారు. సిబ్బంది జాబితాను నియోజకవర్గ పరిధిలోని ఆయా జిల్లాల కలెక్టర్లు అందజేశారు. హనుమకొండ, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, రిజ్వాన్ బాషా షేక్, భవేశ్ మిశ్రా, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

'బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలి'

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 11 : ఎస్సీ వర్గీకరణ పేరుతో మాదిగ ఉపకులాలను మోసం చేస్తున్న బీజేపీని చిత్తుగా ఓడించాలని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్, ఓయూ మాజీ లా డీన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. 30 ఏళ్లుగా మాదిగ ఉపకులాలను వర్గీకరణ పేరుతో మోసం చేస్తున్న మందకృష్ణ మాదిగ, బీజేపీతో కలిసి మరోసారి జాతిని మోసం చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో బోడ డిన్నా, పెరుమాండ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

'పోలింగ్‌లో అందరూ పాల్గొనాలి'

నెక్కొండ/నల్లబెల్లి, మే 11: పోలింగ్‌లో ప్రతి ఓటరూ పాల్గొనాలని డీసీఐసీ వరంగల్ అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్, తెలంగాణ స్టేట్ కన్స్యూమర్స్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్ కోరారు. నెక్కొండ రైల్వేస్టేషన్, బస్టాండ్, అంబేద్కర్ కూడలిలో శనివారం అవగాహన కల్పించారు. అలాగే, స్వయం కృషి సంస్థ ఆధ్వర్యంలో నల్లబెల్లిలోని బస్టాండ్ వద్ద గిరగాని సుదర్శన్‌గౌడ్ అవగాహన కల్పించారు.

గిర్మాజీపేట: బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న మర్రి యాదవరెడ్డి

హసన్‌పర్తి : దేవన్నపేటలో ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్

బాలాజీనగర్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న కేతిరి రాజశేఖర్

న్యూశాయంపేట : 31వ డివిజన్‌లో..

ఆఖరి రోజు.. ప్రచార హోరు

- రెండు జిల్లాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం
- కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన
- పలు గ్రామాల్లో బైక్ ర్యాలీలు



హనుమకొండ చౌరస్తా : 8వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న ప్రభాకర్

గీసుగొండ : ధర్మారంలో..

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చివరి రోజు ప్రచార హోరు నెలకొంది. శనివారం బీఆర్ఎస్ వరంగల్, మానుకోట పార్లమెంట్ అభ్యర్థులు సుధీర్‌కుమార్, కవిత గెలుపు కోరుతూ వరంగల్, హనుమకొండ జిల్లాల వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు ఊరూరా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. అలాగే, పలు గ్రామాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

కరీమాబాద్ : బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని

దామెర : సుధీర్‌కుమార్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లబెల్లి : గుట్ట చెరువు వద్ద కవిత గెలుపు కోసం ప్రచారం చేస్తున్న నాయకులు

నర్సంపేట రూరల్ : రామవరంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

నెక్కొండ : ఇంటింటా ప్రచారం చేస్తున్న సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ నేతలు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
A Government of India Undertaking

అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్ - 500 038.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలియజేయబడినవి.

దరఖాస్తుదారు-సహిత-తనఖాదారు పేరు మరియు చిరునామా: శ్రీ చందా భద్రయ్య (చిరునామా1) తండ్రి శ్రీ చందా రాజయ్య, ఇం.నం. 2-4-118/272, బాలాజీ ఎన్‌క్లేవ్, సరస్వతి నగర్, ఉప్పల్, హైదరాబాద్-500013. **దరఖాస్తుదారు-సహిత-తనఖాదారు: శ్రీ చందా భద్రయ్య (చిరునామా 2) తండ్రి శ్రీ చందా రాజయ్య,** ఇం.నం. 5-11-698, ఫ్లాట్ నం.403, కాకతీయ టవర్స్, హన్మకొండ, వరంగల్ జిల్లా-506009. **కో-అప్లిగెంట్: శ్రీ చందా లింగమూర్తి, తండ్రి శ్రీ చందా రాజయ్య,** ఇం.నం. 2-5-275, ప్లాట్ నం.503, ఐఐబి లైన్, లహరి ప్రాంగల్, నక్కలగుట్ట, హన్మకొండ.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించి రాబట్టుకోవాల్సిన సెక్యూర్డ్ రుణం: **30-04-2024** నాటికి **రూ. 70,23,520.74**పై మరియు తదుపరి వడ్డీ, వ్యయం & ఖర్చులు.

విక్రయించే స్థిర సెక్యూర్డ్ ఆస్తి వివరణ

ఆస్తి-1: వరంగల్ జిల్లా, హన్మకొండ మండలం, కాజీపేట జాగీర్ రెవెన్యూ గ్రామం వద్ద గల కుడా లే ఔట్ డిపి నం. 1/2015లోని ప్లాట్ నం. 116 గల సర్వే నం. 458/A/1/1, 458/A/3, 458/A/4, 297 (పాత), 459/A/3, 459/B/1, 459/B/2, 459/B, 459/B/2/1, 459/A/2, 458/B1, 459/A, 297, 298 (పాత), 458, 459 (కొత్త), 297 (పాత), 459/A (కొత్త)లలో 390 చ.గజాలు లేదా 326.07 చ.మీటర్ల విస్తీర్ణపు ఖాళీ ప్లాట్ యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** ఇతరుల భూమి, **పశ్చిమం:** ప్రతిపాదిత 40'-00' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఖాళీ ప్లాట్ 117 మరియు 126, **దక్షిణం:** ఖాళీ ప్లాట్ నం. 115,
గూగుల్ కో-ఆర్డినేటర్: 17.972738, 79.518951.

రిజర్వు ధర: రూ. 33,15,000/- బయానా: రూ. 3,31,500/- బిడ్ పెంపుదల: రూ. 33,150/-

ఆస్తి-2: వరంగల్ జిల్లా, హన్మకొండ మండలం, కాజీపేట జాగీర్ రెవెన్యూ గ్రామం వద్ద గల కుడా లే ఔట్ డిపి నం. 1/2015లోని ప్లాట్ నం. 65 గల సర్వే నం. 458/A/1/1, 458/A/3, 458/A/4, 297 (పాత), 459/A/3, 459/B/1, 459/B/2, 459/B, 459/B/2/1, 459/A/2, 458/B1, 459/A, 297, 298 (పాత), 458, 459 (కొత్త), 297 (పాత), 459/A (కొత్త)లలో 390 చ.గజాలు లేదా 326.07 చ.మీటర్ల విస్తీర్ణపు ఖాళీ ప్లాట్ యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం.63, **పశ్చిమం:** ప్రతిపాదిత 40'-00' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఖాళీ ప్లాట్ 66, **దక్షిణం:** ఖాళీ ప్లాట్ నం. 64.
గూగుల్ కో-ఆర్డినేటర్: 17.973510, 79.518701.

రిజర్వు ధర: రూ. 17,84,000/- బయానా: రూ. 1,78,400/- బిడ్ పెంపుదల: రూ. 17,840/-

తదుపరి వివరాలకు సంప్రదించండి: 7057900539

ఇ-వేలం తేది మరియు సమయం: 12-06-2024న మ. 12.00 గం. నుండి సా. 5.00 గం. మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ-వేలం వెబ్‌సైట్: www.mstcecommerce.com

బయానా మొత్తం దాఖలు కొరకు ఆఖరి తేది వేలం సమయం వరకు

పై ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: 01-06-2024న మ. 1.00 గం. మరియు సా. 5.00 గం. మధ్య

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు **https:"www.unionbankofindia.co.in, https:"www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp"**లో ఏర్పాటు చేయబడిన లింక్ చూడగలరు. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు కొరకు దర్శించండి: **https:" www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp".** ఆసక్తిగల బిడ్డరు సంప్రదించండి: **అధీకృత అధికారులు** 249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, SR నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ. మొబైల్ నం.లు: 9849128898/7032673653

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన. పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

తేది: 03-05-2024 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ

చెల్లి పరీక్ష కోసం వెళ్తూ.. రోడ్డు ప్రమాదంలో అక్క మృతి

తన్మయ్(ఫైల్)

కరీమాబాద్, మే 11: చెల్లిని పరీక్ష రాయించేందుకు తీసుకెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్క మరణించింది. మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. కరీమాబాద్ ప్రాంతానికి చెందిన నాగపురి కాళి-సంధ్య దంపతులకు తన్మయ్(23), సాయి హర్షిత కుమార్తెలు ఉన్నారు. అయితే, సాయి హర్షితకు శనివారం హైదరాబాద్‌లో ఎంసెట్ పరీక్ష ఉంది. దీంతో తల్లి, ఇద్దరు అక్కాచెల్లెళ్లు కారులో వెళ్తున్నారు. ఈ క్రమంలో కారు ఘట్‌కేసర్ సమీపంలోని చేరుకోగానే పెట్రోల్ బంకు నుంచి బయటకు వస్తున్న డీసీఎం ఢీకొట్టింది. దీంతో ముందు సీటులో కూర్చున్న తన్మయ్ తీవ్ర గాయాలతో మరణించింది. సంధ్య, సాయి హర్షిత, డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డారు. కాగా, మృతురాలి తండ్రి ఆటోడ్రైవర్‌గా, తల్లి సంధ్య అంగన్‌వాడీ టీచర్‌గా స్థానికంగా సుపరిచితులు.

రైలు నుంచి జారిపడి యువకుడు..

కాజీపేట, మే 11 : నష్కల్- పెండ్యాల్ రైల్వే స్టేషన్ల మధ్య రైలు నుంచి జారిపడి ఓ యువకుడు మృతి చెందాడు. ఏపీకి చెందిన తాడికొండ సునీల్ కుమార్ (25) శుక్రవారం సికింద్రాబాద్ నుంచి మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌లో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. ప్రయాణికుల సమాచారంతో మృతదేహానికి ఎంజీఎం దవాఖానలో పోస్ట్‌మార్టం నిర్వహించి, బంధువులకు అప్పగించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

రైల్వే యార్డులో మృతదేహం

కాజీపేట, మే 11 : కాజీపేట రైల్వే గూడ్స్ యార్డులో శనివారం ఓ మృతదేహాన్ని గుర్తించారు. కాజీపేట రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.